**128వ అధ్యాయం**

# ١٢٨ ـ بَابُ جَوَازِ الاسْتِلْقَاءِ عَلَى القَفَا وَوَضْعِ إحْدَى الرِّجْلَيْنِ عَلَى الأُخْرَى إذَا لَمْ يَخَفِ انْكِشَافَ العَوْرَةِ وَجَوَازِ القُعُودِ مُتَرَبِّعاً وَمُحْتَبِياً

## వెల్లకిలా పడుకోవటం, ఆచ్ఛాదనం తొలగిపోదన్న నమ్మకముంటే, ఒక కాలిమీద మరొక కాలు పెట్టుకొని పడుకోవటం

٨٢٠ ـ عن عبدِ الله بنِ زيدٍ رضي الله عنهما أنَّهُ رأى رسولَ اللهِ ﷺ مُسْتَلْقِياً في المَسْجِدِ، وَاضِعاً إحْدَى رِجْلَيْهِ عَلى الأُخرَى. متفقٌ عليه.

820. తాను దైవప్రవక్త (సల్లం)ను మస్జిద్‌లో ఒక కాలి మీద మరొక కాలు పెట్టుకొని వెల్లకిలా పడుకొని ఉండగా చూశానని హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ జైద్ (రజి) తెలియజేశారు.

*(బుఖారీ - ముస్లిం)*

*(సహీహ్ బుఖారీలోని మస్జిదుల ప్రకరణం, సహీహ్ ముస్లింలోని వస్త్రధారణ ప్రకరణం)*

٨٢١ ـ وعن جابرِ بنِ سَمُرَةَ رضي الله عنه قال: كان النبيُّ ﷺ إذا صَلَّى الفَجْرَ تَرَبَّعَ في مَجْلِسِهِ حَتَّى تَطْلُعَ الشَّمْسُ حَسْنَاءَ. حديث صحيح، رواه أبو داود وغيره بأسانيد صحيحة.

821. హజ్రత్ జాబిర్ బిన్ సమురా (రజి) కథనం : దైవప్రవక్త (సల్లం) ఫజ్ర్ నమాజ్ ముగించుకున్నాక సూర్యుడు బాగా వెలుతురుతో ఉదయించేదాకా ఆ చోట్లోనే బాసికపట్టు వేసుకొని కూర్చునే వారు. (అబూదావూద్ తదితరులు ఈ హదీసును దృఢమైన ఆధారాలతో వెలికి తీశారు).

*(సహీహ్ ముస్లింలోని నమాజ్ ప్రకరణం, సుననె అబూ దావూద్‌లోని సంస్కార ప్రకరణం).*

## ముఖ్యాంశాలు

బాసికపట్టు వేసుకొని కూర్చోవటం, ఫజ్ర్ నమాజ్ తర్వాత సూర్యోదయం వరకు మస్జిద్‌లోనే ఉండటం పుణ్యప్రదమని పై హదీసు ద్వారా బోధపడుతోంది. అంటే అలా చేయటం తప్పనిసరి కాదు, చేస్తే పుణ్యం లభిస్తుంది.

٨٢٢ ـ وعنِ ابن عمرَ رضي الله عنهما قال: رأيتُ رسولَ اللهِ ﷺ بِفِناءِ الكَعْبَةِ مُحْتَبِياً بِيَدَيْهِ هكذا. وَوَصَفَ بِيَدَيْهِ الاحْتِبَاءَ، وَهُوَ القُرْفُصاءُ. رواه البخاري.

822. హజ్రత్ ఇబ్నె ఉమర్ (రజి) కథనం: దైవప్రవక్త (సల్లం) కాబా గృహ ప్రాంగణంలో ఈ విధంగా చేతులు కట్టుకొని ఇహ్తిబా పద్ధతిలో కూర్చొని ఉండగా నేను చూశాను.

ఇబ్నె ఉమర్ (రజి) ఇహ్తిబా పద్ధతి ఎలా ఉంటుందో చూపించారు. అది ఖుర్‌ఫుసా పద్ధతిలాగుంది. *(బుఖారీ)*

*(సహీహ్ బుఖారీలోని ఇస్తీజాన్ ప్రకరణం)*

## ముఖ్యాంశాలు

పిరుదుల ఆధారంగా కూర్చొని తొడల్ని నిలబెట్టి చేతులు కాళ్ళకు చుట్టుకోవటాన్ని ఇహ్తిబా లేక ఖుర్‌ఫుసా పద్ధతి అని అంటారు.

٨٢٣ ـ وعن قَيْلَةَ بنتِ مَخْرَمَةَ رضي الله عنها قالت: رَأَيْتُ النبيَّ ﷺ وَهُوَ قَاعِدٌ القُرْفُصَاءَ، فَلَمَّا رَأَيْتُ رسولَ اللهِ ﷺ المُتَخَشِّعَ في الجِلْسَةِ أُرْعِدْتُ مِنَ الفَرَقِ. رواه أبو داود، والترمذي.

823. హజ్రత్ ఖైలా బిన్తె మఖ్‌రమా (రజి.అన్‌హా) కథనం: నేనొకసారి దైవ ప్రవక్త (సల్లం)ను ఖుర్‌ఫుసా పద్ధతిలో ఒదిగికూర్చొని ఉండగా చూశాను. ఆయన అణకువను చూసి నేను ఆ సమయంలో భయంతో వణికి పోయాను. *(అబూ దావూద్, తిర్మిజీ)*

*(సుననె అబూ దావూద్‌లోని సంస్కార ప్రకరణం)*

٨٢٤ ـ وعنِ الشَّرِيدِ بنِ سُوَيْدٍ رضي الله عنه قال: مَرَّ بي رسولُ الله ﷺ وَأَنَا جَالِسٌ هٰكَذا، وَقَدْ وَضَعْتُ يَدِيَ اليُسْرَى خَلْفَ ظَهْرِي، وَاتَّكَأْتُ عَلَى أَلْيَةِ

824. హజ్రత్ షరీద్ బిన్ సువైద్ (రజి) కథనం : ఒకసారి దైవప్రవక్త (సల్లం) నా సమీపం నుంచి వెళ్ళారు. ఆ సమయంలో నేను ఈ విధంగా అనగా

بَدِي فقال: «أَتَقْعُدُ قِعْدَةَ المَغْضُوبِ عَلَيْهِمْ؟!» رواه أبو داود بإسنادٍ صحيحٍ.

ఎడమచేతిని వీపు వెనకాల పెట్టుకొని బొటనవ్రేలి క్రింది భాగం ఆధారంగా కూర్చొని ఉన్నాను.

దైవప్రవక్త (సల్లం) ఆ పద్ధతిలో కూర్చో వటం చూసి, "దైవాగ్రహానికి గురయిన వారి మాదిరిగా కూర్చుంటున్నావా?" అని నన్ను మందలించారు. (అబూ దావూద్ దీనిని దృఢమైన ఆధారాలతో ఉల్లేఖించారు).

*(సుననె అబూ దావూద్‌లోని సంస్కార ప్రకరణం)*

## ముఖ్యాంశాలు

దైవాగ్రహానికి గురయినవారంటే యూదులు, క్రైస్తవులు అని అర్థం. కూర్చునే ప్రత్యేక పద్ధతుల్లో వారిని అనుకరించకూడదని ఈ హదీసు ఉద్దేశ్యం. ప్రతిజాతికీ తన అస్తిత్వాన్ని కాపాడుకోవటానికి, తమ ఆత్మగౌరవాన్ని రక్షించుకోవటానికి అన్య జాతులను అనుకరించకుండా ఉండటం చాలా అవసరం. అందుకనే ముస్లింలు దైనందిన అలవాట్లు, వేషభూషణ మొదలగు విషయాల్లో వీలైనంతవరకు అవిశ్వాసుల్ని వ్యతిరేకించాలని ఈ హదీసు మనకు తెలియజేస్తోంది.